ముమ్మరంగా ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారం


ఎమ్మెల్యే నానికి గజమాలతో అభిమానుల స్వాగతం


భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే కొడాలి నానిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. నాలుగోరోజు శనివారం పట్టణంలోని 9వ వార్డులో పర్యటించారు. తొలుత స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసి యున్న భీమేశ్వర స్వామి దేవస్థానంలో పాలక మండలి సభ్యులు కొడాలి నానికి ఘన స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే నాని వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం వార్డు ఇన్‌చార్జి జోగా కిషోర్ ఎమ్మెల్యే నానికి గజమాలతో స్వాగతం పలికారు. ప్రచారంలో జైన్ భవన్ నిర్మాణానికి సహకరించాలని జైన్ మతపెద్దలు కోరారు. ఎన్నికల అనంతరం భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం జైన్ మహిళలు ఆయనకు తిలకం దిద్ది ఆశీర్వదించారు. శ్రీనివాస సెంటర్‌లో రిక్షా కార్మికులు ఎమ్మెల్యే కొడాలి నానికి తమ సమస్యలు వివరించారు. అదే ప్రాంతంలోని స్వర్ణకార చేతి వృత్తిదారులను ఎమ్మెల్యే కొడాలి నాని కలిశారు. చేతివృత్తుల వారికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నడూ లేని విధంగా చేతివృత్తుల వారికి ప్రోత్సాహం లభిస్తోందన్నారు. పట్టణానికి నలువైపులా ఉన్న గ్రామాలను గుడివాడ పురపాలక సంఘంలో విలీనం చేస్తూ కొత్త ప్రభుత్వంలో చట్టం తీసుకుకొస్తామని ఆయన అన్నారు. పురపాలక సంఘ ఎన్నికలు నిలిచిపోవడానికి టీడీపీ నాయకులే కారణమని తెలిపారు. టీడీపీ నాయకులు దింట్యాల రాంబాబు, రమేష్ చౌదరి కోర్టుల ద్వారా స్టేలు తెచ్చి ఎన్నికలు వాయిదా వేయించారన్నారు. అనేక అభివృద్ధి పనులు పట్టణంలో జరగకపోవడానికి టీడీపీ నాయకులే కారణమని తెలిపారు. వార్డులోని గడప గడపకు తిరుగుతూ ఓటర్లకు అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి తనను, ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, నాయకులు పాలేటి చంటి, పాలడుగు రామ్‌ప్రసాద్, నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు చింతల భాస్కరరావు, జోగా సూర్యప్రకాశరావు, సర్దార్‌బేగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు అలీబేగ్, రేమల్లి నీలాకాంత్ పాల్గొన్నారు.

మన ఇంటికి మన కైలే కార్యక్రమానికి ప్రజల బ్రహ్మరథం


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో నిర్వహించిన మన ఇంటికి మన కైలే కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. గ్రామంలోని 13,14,15, 16 వార్డులలో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజల ఆశీర్వాదాలను పొందారు. తొలుత మంగళ హారతులు ఇచ్చి మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారి ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, రమాదేవి, నాయకులు దొంతిరెడ్డి శ్రీరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, పల్లికొండరత్నకుమారి, కారుమంచి నాగ మల్లేశ్వరరావు, కె.రాజ్యలక్ష్మి, సర్పంచ్ కె.కస్తూరి, ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, విజయవాడ కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు జిల్లా సభ్యులు కృష్ణారెడ్డి, ఆర్బీకే అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సురేష్‌రెడ్డి, సర్పంచ్‌లు విజయ భారతి, శాంతకుమారి, రత్నకుమారి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీఓలు, సెక్టార్ల అధికారులదే కీలక పాత్ర

పామర్రు: ఎన్నికల నిర్వహణలో పీఓలు, సెక్టార్ అధికారులదే కీలక పాత్ర అని పామర్రు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి అన్నారు. స్థానిక విజయవాడ రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో పీఓలు, సెక్టార్ అధికారులు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణ విధులు, బాధ్యతలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 238 పోలింగ్ కేంద్రాలకు గాను 25 రూట్లలో 19 సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఏ ఒక్క పొరపాటుకు తావు ఇవ్వకుండా పోలింగ్ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున సంబంధిత కేంద్రాల్లోని పీఓలదే సర్వాధికారం అన్నారు. కేంద్రాలలోని ప్రతిఒక్కరి విధులపై పీఓలకు అవగాహన తప్పని సరిగా ఉండాలన్నారు. పోలింగ్‌నకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ముందు రోజు రాత్రి తప్పని సరిగా సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ రోజు ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ జరపాలన్నారు. అనంతరం పవర్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన ఓటింగ్ యంత్రాల నిర్వహణ తీరు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన సహాయ ఎన్నికల నిర్వహణ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహ శిఖర ప్రతిష్టకు ఆహ్వానం



కైకలూరు: ఏలూరు రోడ్ చెట్టు వద్ద పురాతనమైన శ్రీ భక్తాంజనేయ దేవస్థానం పునఃప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు ఆయన ఇంటి వద్ద ఆహ్వాన పత్రికను శనివారం అందించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి 3వ తేదీ వరకు ఆలయం వద్ద శ్రీ భక్తాంజనేయ, శ్రీ నాగమణి సహిత నాగరాజు, నూతన శిఖర, శ్రీ గణపతి ప్రతిష్టలు జరుగుతాయన్నారు. 3న యంత్ర, విగ్రహ, శిఖర ప్రతిష్ట, అనంతరం భారీ అన్నసమారాధన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బుర్ల సత్యనారాయణ, కొండ రాజు, నాగిరెడ్డి కొండ, వసుంధర మురళీ, రాగాల వెంకటేశ్వరరావు, బూరుబోయిన మోహనరావు, బుసనబోయిన శ్రీనివాసరావు, దుర్గారావు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గుడివాడరూరల్: సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నామని, దీనికి వాహనదారులు కూడా సహకరించాలని టూటౌన్ సీఐ ఎం.నాగదుర్గారావు పేర్కొన్నారు. పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదకాల్వ సెంటర్, పెద ఎరుకపాడు, బస్టాండ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో సీఐ దుర్గారావు తన సిబ్బందితో శనివారం వాహనాల తనిఖీలను చేపట్టారు.

రోల్ మోడల్‌గా ఏపీ విద్యార్థులు

కైకలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావిధానంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులతో నేడు ఏపీ విద్యార్థులు ప్రపంచస్థాయిలో రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పేదవాని పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ గురుగుబిల్లి పాండు రంగారావు, కోరుకొల్లు శాంతి స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ పాల్గొన్నారు.

ముస్లింలకు ద్రోహం చేయొద్దు

కైకలూరు: బీజేపీ మెప్పు కోసం ముస్లిం సమాజానికి టీడీపీ ముస్లిం నాయకులు ద్రోహం చేస్తే సహించేది లేదని వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హమీద్ అన్నారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌తో కలసి శాసన మండలి మాజీ చైర్మన్ ఎండీ షరీఫ్ ముస్లింల సంక్షేమమే కూటమి లక్ష్యం అని చెప్పడంపై శనివారం కైకలూరులో హమీద్ స్పందించారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న షరీఫ్ చంద్రబాబు ముస్లింలకు తోఫా, ఆడపిల్లల వివాహాలకు రూ.50వేలు అందించారని గొప్పలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో సచివాలయం ఉద్యోగాల్లో దాదాపు 30 వేలకు పైగా ముస్లిం యువతకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఉద్యోగాలు పొందారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లు తొలగించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మసీదులలో లౌడ్స్పీకర్లు ద్వారా ఇచ్చే 'అజా' కూడా బీజేపీ నిషేధించేందుకు యత్నిస్తోందన్నారు. తెల్ల రేషన్‌కార్డులు కలిగిన ముస్లింలు 95 శాతం మంది డ్వాక్రా, చేయూత, ఆసరా ఇలా అనేక పథకాల ద్వారా లబ్ధి పొందారన్నారు. ముస్లిం సమాజానికి ఇంత చేస్తున్న వైఎస్సార్ సీపీకి ముస్లింలు మరోసారి అండగా నిలవాలని హమీద్ కోరారు.

సచివాలయాలతో ఇంటి వద్దకే పాలన

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ప్రభుత్వ సేవల కోసం రోజులతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. కలిదిండిలోని 6, 7 వార్డులలో శనివారం గుడ్‌మార్నింగ్ కలిదిండి కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే డీఎన్నార్ నాయకులతో కలసి ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎన్నార్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో మొత్తం 79 సచివాలయాల ద్వారా దాదాపుగా 540 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కుల, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు వివిధ రకాల సేవలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తేడా గమనించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచ్ మసీముక్కు మారుతి ప్రసన్న, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, ఎంపీటీసీ షఫాయితుల్లా, నీలి సుమన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్‌లు సాన మీనా సరస్వతి, అనపర్తి వడ్డీకాసులు, బత్తిన ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.


గుడ్ మార్నింగ్ కలిదిండి కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

ముదినేపల్లి రూరల్: అన్ని వర్గాల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని బొమ్మినంపాడు శివారు రామచంద్రపురంలో వైఎస్సార్ సీపీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా బలోపేతమవ్వాలనేది ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, పార్టీ నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, పేర్ని పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

గుడివాడ టౌన్: ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక జగన్నాథపురం కరుణాపీఠంలోని వృద్ధులకు, పాటిమీద వేంచేసియున్న శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద గల యాచకులకు శనివారం దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ అర్జా ప్రసాద్ సౌజన్యంతో భోజనం, పండ్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు ఎం.శివ రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోనా రామారావు, కోశాధికారి కె.రామకృష్ణ, సభ్యులు ఎల్ఈ వెంకటేశ్వరరావు, పొన్నూరు సత్యనారాయణ, బొగ్గారపు తిరుపతయ్య, లింగం చిట్టిబాబు, చింతా రాంబాబు, వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ డొక్కు రాంబాబు, ఈఓ నటరాజన్ షణ్ముగం, పాలక మండలి సభ్యులు బ్రహ్మాజీ, సునీత, ఆర్యారెడ్డి పాల్గొన్నారు.



మంచి చేస్తే మరోసారి ఆశీర్వదించండి

కైకలూరు: నియోజకవర్గంలో ప్రజలకు మంచి చేస్తేనే మరోసారి ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి వీరాకుమారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆచవరం, శ్యామలాంబపురం గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, శ్యామలాంబపురం, గోపవరం సర్పంచ్‌లు సంకు కోటేశ్వరరావు, ఉలిసి వసంతకుమారి, నాయకులు బుర్ల పోతురాజు, సన్నిధి కృష్ణ, ఉలిసి శ్రీనివాసరావు, పంజా రామారావు, బందా నారాయణ, పంజా నాగు, శ్రీనివాసరావు, పెద్దిరాజు, మహమ్మద్ గాలిబ్‌బాబు, జాజుల రాజు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

కలిదిండి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సానా రుద్రవరంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సున్న రామచంద్రరావు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్


గుడివాడలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు


తోట్లవల్లూరులో రన్ ఫర్ జీసస్

గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు పునరుత్థానం(ఈస్టర్) పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానిక లింగవరం రోడ్ నుంచి ఏలూరు రోడ్, నెహ్రూ చౌక్, మార్కెట్ సెంటర్, బస్టాండ్, కోతిబొమ్మ సెంటర్ల మీదుగా పామర్రు రోడ్‌లోని ఆర్‌సీఎం చర్చి వరకు ఈ ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో బిషప్ అప్పికట్ల జాషువా, రెవరెండ్ సజ్జా బర్నబాస్, జి.అబ్రహాం శేఖర్, మేజర్ ఎబెనేజర్, ఫాదర్ జి.మైఖేల్, ఫాదర్ లూయిస్‌రాజ్, పాస్టర్ శ్యామ్‌బాబు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరులో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండలంలోని యాకమూరు నుంచి తోట్లవల్లూరు మెయిన్ సెంటర్ వరకు క్రీస్తు విశ్వాసులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు వల్లూరు చంద్రశేఖర్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నిమ్మకూరు(పామర్రు): ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థలో 2024-25 విద్యా సంవత్సరానికి 39 సాధారణ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిమ్మకూరు ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.మధుసూదనరావు పేర్కొన్నారు. మండలంలోని నిమ్మకూరు గురుకుల పాఠశాలలో శనివారం ఆయన మాట్లాడారు. 5వ తరగతిలో, 6,7,8, తరగతులలో మిగిలిఉన్న ఖాళీలలో ప్రవేశానికి ఏపీఆర్ఎస్ సీఏటీ-2024కు దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు. అంతేకాకుండా 7 జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల(బాలుర), నాగార్జున సాగర్‌లోని మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ, డీసీ సీఈటీ-2024కు దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు ఏప్రిల్ 5వ తేదీ వరకు పొడగించినట్లు పేర్కొన్నారు. ఏపీఆర్ఎస్ సీఏటీ-2024, ఏపీఆర్‌జేసీ అండ్ డీసీ సీఈటీ-2024 ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఆసక్తి గల విద్యార్థులు హెచ్‌టీటీపీఎస్//ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్. ఐఎన్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అన్ని వివరాలను పై వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ఏపీఆర్ఎస్ సీఏటీ-2024ను ఏప్రిల్ 25వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏపీఆర్‌జేసీ, డీసీ సీఈటీ-2024 ను అదే రోజు మధ్యాహ్నం 2.30 నిమిషాల నుంచి 5 గంటల వరకు 26 జిల్లాలోని కేంద్రాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12 మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, 6,7,8,9 తరగతులలో మిగిలిన ఖాళీలలో, మూడు జూనియర్ కళాశాలల్లో మైనార్టీ కోటా సీట్ల ప్రవేశానికి మైనార్టీ విద్యార్థులు పరీక్ష రాయనవసరం లేదని తెలిపారు. మే 1వ తేదీ నుంచి సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించి నేరుగా అడ్మిషన్ పొందవచ్చన్నారు. 5,6,7,8 తరగతుల విద్యార్థులకు కృష్ణా జిల్లాలో నిమ్మకూరు (బాలుర-బాలికలు), పులిగడ్డ(బాలుర), మచిలీపట్నం మైనార్టీ బాలుర పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కృష్ణాజిల్లా విద్యార్థులకు నిమ్మకూరు(బాలబాలికలు), తాటిపూడి(బాలికలు), నాగార్జున సాగర్, వెంకటగిరి జూనియర్ కాలేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తి వివరాలకు పైన తెలిపిన వెబ్ సైట్‌ను సందర్శించి ఏప్రిల్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.